# కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రగతి



తాహెర్ కొండాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ పార్టీలు
- ఎవరెన్ని చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- అభివృద్ధి చేసేవారికి ఓటు వేయండి
- రౌడీషీటర్లకు, భూకబ్జాదారులకు టిక్కెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే
- బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ రూరల్: నవంబర్07 : ''తెలంగాణ ప్రగతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్‌రూరల్ మండలంలోని చెర్లభూత్కూర్, తాహెర్ కొండాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి గజమాలలు వేసి, మంగళ హారుతులు పట్టి డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఎస్సీకాలనీలో పాదయాత్రగా ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని, ఒక్క ఓటు తప్పు జరిగితే తెలంగాణ మళ్లీ అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు కావాలా..? లేదా ఎన్నికలప్పుడే కనిపించే నాయకుడు కావాలో మీరే అలోచించు కోవాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీ పార్టీలని, అవి రెండూ ఒకటేనని, వారికి అధికారం కట్టబెడితే... మరోసారి తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేస్తారని, ఢిల్లీలో సమైక్యాంధ్రుల పెత్తనం నడుస్తుందని, హైదరాబాద్ సంపదను కొల్లగొడుతారని చెప్పారు. రౌడీషీటర్లు, భూకబ్జాదారులకు టిక్కెట్ ఇచ్చే ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని విమర్శించారు. నాడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో రైతులు అనేక కష్టాలు పడ్డారని, వేళాపాలా లేని కరెంటుతో పాము కాట్లకు గురై వందలాది రైతులు మృతి చెందారని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యే కాకముందు చెర్లభూత్కూర్, తాహెర్ కొండపూర్ ఎలా ఉండేవని, ఇప్పుడు ఎలా ఉన్నాయో ఆలోచించుకొని ఓటు వేయాలని సూచించారు. రూ.వందల కోట్లతో రోడ్లను నిర్మించామన్నారు. కాళేశ్వరం జలాలతో మండుటెండల్లో సైతం చెరువులను మత్తడి దుంకిస్తున్నామన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎంపీగా గెలిచిన తరువాత బండి సంజయ్ ఎప్పుడైనా మళ్లీ కనిపించాడా ? అని ప్రశ్నించారు. భూ కబ్జాదారులకు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చిందని, ఆయన గెలిస్తే, చెరువులు, కుంటలు కబ్జాలు అయిపోతాయని తెలిపారు. పచ్చని తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దని కోరారు. మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కారుగుర్తుకే ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పీ శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్‌లు దబ్బెట రమణారెడ్డి, మడికంటి మమత, జక్కం నర్సయ్య, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, దాడి సుధాకర్, జువ్వాడి రాజేశ్వర్‌రావు, పెద్ది రమేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు కూర శ్యాంసుందర్ రెడ్డి, చింతల లక్ష్మణ్, నాగయ్య, గాండ్ల కొమురయ్య, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, సుంకిశాల సంపత్‌రావు, ముత్యం శంకర్ గౌడ్, ఆరె శ్రీకాంత్, మంద రాజమల్లు, పబ్బతి రంగారెడ్డి, వొల్లాల సుదర్శన్ రెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, దాడి లచ్చయ్య, శ్రీరామోజ్ తిరుపతి, కూర శ్యాంసుందర్ రెడ్డి, దాడి లచ్చయ్య, దాడి లక్ష్మణ్, ఆశోక్, తిరుపతి యాదవ్, ఆశోక్, ఆకుల కిరణ్, అజయ్, బుర్ర ప్రణయ్, తప్పట్ల నరేశ్, ప్రవీణ్ రెడ్డి, గర్వంధ శ్రీనివాస్, మహేశ్ పాల్గొన్నారు.



చెర్లబూత్కూర్‌లో గొల్లకుర్మలు బహూకరించిన మేక పిల్లతో అభ్యర్థి గంగుల కమలాకర్



శ్రీరాములపల్లిలో ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్

# అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా

- రైతులకు నిరంతర ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- రాష్ట్ర ప్రగతిని జీర్ణించుకోలేని కాంగ్రెస్, బీజేపీ
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, (రామడుగు)11: ''60 ఏండ్ల కాంగ్రెస్‌పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి శూన్యం. అవినీతి తప్ప వారు చేసిందేమీ లేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాతనే సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్లలో అన్ని వర్గాలను అభివృద్ధి చేస్తున్నారు. ఆ దిశగానే రానున్న రోజుల్లో ప్రజాభివృద్ధే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుంది'' అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు. శనివారం రామడుగు మండలం తిర్మలాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఉచితంగా నిరంతర విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని స్పష్టం చేశారు. అయితే, 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని కాంగ్రెస్, బీజేపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వారు ఎప్పుడైనా ఎక్కడైనా కరెంటు తీగలు పట్టుకోవాలని సవాల్ విసిరారు. ఓట్ల రాజకీయం చేసేవారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. తాను స్థానిక బిడ్డనని, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని చెప్పారు. గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేలుగా గెలిచి నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడంతో అభివృద్ధి ఆమడ దూరంలో ఉండేదని గుర్తు చేశారు. ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోయే నాయకులకు ఈ ప్రాంతం మీద మమకారం ఉండదని, తాను పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నానని చెప్పారు. తిర్మలాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బక్కశెట్టి నరసయ్య, ఉప సర్పంచ్ పన్యాల రమ్య మహేందర్, వార్డు సభ్యులు కటకం శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తడగొండ అజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కశెట్టి శ్రీనివాస్, నాయకులు కట్ల అనురాగ్, తడగొండ రాజు, తడగొండ విష్ణువర్ధన్, బుర్ర శ్రీనివాస్, కురుమళ్ళ మల్లయ్య, ఖాసిం షరీఫ్ పాల్గొన్నారు.

# నీళ్లందించిన చరిత్ర బీఆర్ఎస్‌దే

- గ్యారెంటీ లేనోళ్లు వస్తున్నరు జాగ్రత్త.. మోసపోవద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్
- మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి
- నాలుగు గ్రామాల్లో ప్రచారం



ఖాదరగూడెంలో జిల్లెల్ల మల్లయ్యను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్‌రూరల్, నవంబర్ 11 : చెంజర్ల శివారు గ్రామాలైన ఖాదరగూడెం, నిజాయితీగూడెం, పెద్దూర్‌పల్లికి సాగు, తాగు నీరు అందించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ వాళ్లు వస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం మానకొండూర్ మండలంలోని ఖాదరగూడెం, నిజాయితీగూడెం, పెద్దూర్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 60 ఏండ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయని కాంగ్రెస్ నాయకులు.. ఇప్పుడు వచ్చి ఒక్క చాన్స్ ఇవ్వాలని ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని మండిపడ్డారు. ఖాదరగూడెం, నిజాయితీగూడెం, పెద్దూర్‌పల్లిలో నాడు తాగు నీటికే గొడవలైన చరిత్ర ఉందని, అలాంటి ఆ గ్రామాలకు కాళేశ్వరం జలాలు అందించామని చెప్పారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని, అక్కడ కేవలం 5 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నట్లు వాళ్లే చెబుతున్నారని, అలాంటోళ్లు మనకు కావాలా?, 24 గంటల కరెంటు ఇచ్చేవాళ్లు కావాలా? అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల పేరుతో మీ ఊళ్లోకి వస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దని సూచించారు. ఎన్నికలు కాగానే ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే, జీవీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరగంగా ఆహ్వానించారు. ప్రతి గ్రామంలో మహిళలు కోలాటాలు, బతుకమ్మలు, మంగళహారతులు, బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శంకరపట్నం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరం శ్రమించే వ్యక్తి రసమయి

నియోజకకవర్గ, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి రసమయి బాలకిషన్. కాంగ్రేస్సోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు. వాళ్లు పాలించే కర్ణాటకలో సీఎం సీటు కొట్లాడుతున్నరు. ఇక్కడ నువ్వు.. నేను అంటూ డజన్ మంది లైన్‌లో ఉన్నరు. కానీ, మనకు కేసీఆర్ మాత్రమే ఉన్నరు. మరోసారి రసమయి బాలకిషన్‌ను ఆశీర్వదించి పట్టం కట్టండి. అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు**

# కాంగ్రెస్ వస్తే కరెంటు కోతలే..

- మూడు గంటలు కావాలా? 24 గంటలుకావాలా?
- మీరే ఆలోచించి ఓటు వేయండి
- ఈటల గెలిచినంక ఒక్క గ్రామానికీ వెళ్లలేదు
- మండలి విప్, హుజూరాబాద్ బీఅర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి



హుజూరాబాద్ రూరల్ : సిర్సపల్లిలో మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 11 : ''కాంగ్రెస్‌కు ఓటేస్తే వ్యవసాయానికి మూడు గంటల కరెంటే ఇస్తరట.. అది కూడా రాత్రి ఇస్తరట.. మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి వస్తే కరెంటు కోతలు ఖాయం.. కేసీఅర్ ప్రభుత్వం వస్తే 24 గంటల ఉచిత కరెంటు వస్తుంది. రాత్రి వచ్చే మూడు గంటల కరెంటు కావాలా?.. నిరంతరం ఉచిత విద్యుత్ కావాలా?'' అని మండలి విప్, హుజూరాబాద్ బీఅర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డిపేట గ్రామాలతో పాటు పట్టణంలోని 1, 12, 13, 15 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో కరెంటు కోసం రైతులు రాత్రిపూట పొలాల వద్దనే ఉండే వారని, కేసీఅర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి కష్టాలన్నీ తీరాయని, వ్యవసాయం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఎరువులు, విత్తనాల కొతతతో ఎంత ఇబ్బంది పడ్డారో మీరే ఆలోచించాలని కోరారు. ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇప్పటి వరకు ఏ గ్రామాన్నీ సందర్శించలేదని, ఎన్నికలు రాగానే నామినేషన్ వేసి తిరిగి వెనక్కి చూడకుండా హెలీక్యాప్టర్ ఎక్కి వెళ్లిపోయాడని గుర్తు చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఈటల రాజేందర్‌కు డిపాజిట్ రాదని చెప్పారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా వినొద్దని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను ఆశీర్వాదించాలని కోరారు. అయన వెంట మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్, వైస్ చైర్‌పర్సన్లు గందె రాధిక, కొలిపాక నిర్మల, సర్పంచ్‌లు సువర్ణాల సునయాణం, తిరుమల, ఎంపీటీసీలు రాధమ్మ, శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ కొండాల్ రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.